# ఆలోచించి ఓటు వేయండి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్, ఎమ్మెల్యే దివాకర్‌రావు
- రెడ్డికాలనీలో ఇంటింటి ప్రచారం



మంచిర్యాటౌన్ : రెడ్డికాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు, ఎమ్మెల్యే దివాకర్‌రావు



దండేపల్లి : అల్లీపూర్ సర్పంచ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే అరవింద్‌రెడ్డి

మంచిర్యాలటౌన్, నవంబర్ 8: ఓటువేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, అభివృద్ధి చేసిన వారినే గెలిపించాలని మంచిర్యాల నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ భానుప్రసాద్, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఓటర్లను కోరారు. బుధవారం వారు ఇరువురు మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీలో ఇంటింటా ప్రచారం చేశారు. ఓటర్లను కారుగుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ విడుదలచేసిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. మంచిర్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావుకు ఓటర్లంతా మద్దతు తెలుపాలని ఎమ్మెల్సీ భాను ప్రసాద్ కోరారు. ప్రశాంతమైన మంచిర్యాలను కోరుకునే వారంతా దివాకర్‌రావుకే ఓటు వేయాలని కోరారు. పొరపాటున వేరే పార్టీల అభ్యర్థులకు ఓటు వేస్తే



లక్షెట్టిపేట : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

చాలా నష్టపోతారని సూచించారు. ఆరేళ్లు ఎమ్మెల్సీగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్‌సాగర్‌రావు మంచిర్యాలకు చేసిందేమీ లేదని, ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సురేశ్ బల్దవా, బీఆర్ఎస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు గరిగంటి సరోజ, నాయకులు కార్కూరి చంద్రమౌళి, మనోహర్‌రెడ్డి, చంద్రశేఖర్ హండే, జూపాక సుధీర్, కృష్ణ, గడ్డం సుధాకర్, సాగర్‌యాదవ్, జయరామా రావు, భాస్కర్, జెట్టిచరణ్ దాస్, రాజ్‌కుమార్, బోరె యాదగిరి, తదితరుల పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

లక్షెట్టిపేట, నవంబర్ 8: లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని ఇటిక్యాల 2,3వ వార్డులకు చెందిన పలువురు పది మంది యువకులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. మంచిర్యాల ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు మంచిర్యాల పట్టణంలోని తన నివాసంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, ఉపాధ్యక్షుడు అంకతి రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ గోళ్ల కాంతయ్య, నాయకులు పెట్టం తిరుపతి, దొంత నర్సయ్య, చుంచు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**సొంతగూటికి అల్లీపూర్ సర్పంచ్..**

దండేపల్లి, నవంబర్8: మండలంలోని అల్లీపూర్‌కు చెందిన సర్పంచ్ కొత్తపెల్లి రాజయ్య ఇటీవల బీజేపీలో చేరగా, తిరిగి మాజీ ఎమ్మెల్యే అరవింద్‌రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు విజిత్‌రావు ఆధ్వర్యంలో బుధవారం సొంతగూటికి చేరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ గురు



శ్రీరాంపూర్ : ఆర్కే 8కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు దంపతులు

వయ్య, వైస్ ఎంపీపీ అనిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, స్థానిక నాయకులు కొత్తపెల్లి చిరంజీవి, కర్నాల రమణయ్య, తదితరులు ఉన్నారు.

**గ్రామాల్లో ప్రచారం..**

దండేపల్లి మండల కేంద్రంతో పాటు, నంబాల, తాళ్లపేట, నెల్కివెంకటాపూర్, మామిడిపెల్లి గ్రామాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావుకు మద్దతుగా బుధవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి దివాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తును మరిచిపోవద్దని ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ఆర్కే 8కాలనీలో ఎమ్మెల్యే దంపతుల ప్రచారం**

శ్రీరాంపూర్, నవంబర్ 8 : తెలంగాణా ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించి కేసీఆర్ సీఎం అయితే రాష్ట్రంలోని ప్రతి పేద మహిళా కుటుంబానికి నెలకు రూ.3 వేలు ఇస్తామని కేసీఆర్ ప్రకటించారని ఎమ్మెల్యే దివాకర్‌రావు పేర్కొన్నారు. నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్, కౌన్సిలర్ పూదరి కుమార్ ఆధ్వర్యంలో నస్పూర్ ఏరియా శ్రీరాంపూర్ 6వ వార్డు ఆర్కే 8కాలనీ, సుందరయ్యనగర్‌లో ఎమ్మెల్యే సతీమణి రాజకుమారితో కలిసి ఎమ్మెల్యే దివాకర్‌రావు, నడిపెల్లి చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ విజీత్‌రావు ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. వాడ వాడలా ఎమ్మెల్యే దంపతులకు మహిళలు మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు. కారు గుర్తుకు ఓటు వేస్తామని ఎమ్మెల్యేను దీవించారు. సింగరేణి కార్మికులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్‌కే మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు.

**బీఆర్ఎస్‌లో 60 మంది యువకుల చేరిక**

శ్రీరాంపూర్ కాలనీ, ఆర్కే 8 కాలనీకి చెందిన 60 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన బీ చిరంజీవి, ఎస్ సురేశ్, బీ సంపత్, వీ రాజు, జీ శ్రీనివాస్, ఎం మహేశ్, బీ సందీప్, బీ ప్రణయ్, ప్రశాంత్, సతీశ్, శ్రీకాంత్, పీ కార్తిక్ వారి అనుచరులు 60 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్, కౌన్సిలర్ పూదరి కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి పవన్, మహిళా అధ్యక్షురాలు రౌతు రజిత, కౌన్సిలర్లు బౌతు లక్ష్మి, ప్రకాశ్‌రెడ్డి, చీడం మహేశ్, బడికె లక్ష్మి, బండి పద్మ, మాజీ సర్పంచ్‌లు మల్లెత్తుల రాజేంద్రపాణి, కమలాకర్‌రావు, గుంట జగ్గయ్య, తిప్పని రామయ్య, మాజీ ఎంపీటీసీ వేల్పుల రవీందర్, గుమ్మడి శ్రీనివాస్, కండపర్తి శంకర్, రాజలింగు, నాయకులు బండి తిరుపతి, నరేందర్‌రెడ్డి, స్వామి, కందుల ప్రశాంత్, జ్యోతి, శ్రీరాములు, మల్లిఖార్జున్, రవిగౌడ్, విక్రం, సూర్యకుమార్, మధు పాల్గొన్నారు.



నస్పూర్ : 22వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**నస్పూర్‌లో..**

సీసీసీ నస్పూర్, నవంబర్ 8: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో కౌన్సిలర్ వంగ తిరుపతి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే తమ ప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంబడి సమ్మయ్య, మేడం తిరుపతి, పెద్దపల్లి వెంకటేశ్వర్లు, నూనె సుధాకర్, చెరుకు శంకర్, తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల టౌన్ : రెడ్డికాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దండేపల్లి : మామిడిపెల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



శ్రీరాంపూర్ : బీఆర్ఎస్‌లోకి యువకులను ఆహ్వానిస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్

## కారు గుర్తుకే ఓటేయండి

- ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్



బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జాన్సన్‌నాయక్

జన్నారం, నవంబర్ 8 : శాసన సభ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ కోరారు. బుధవారం మండలంలోని కలమడుగు, మురిమడు గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యాలయాలను ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఉంటూ ఇంటింటా ప్రచారం చేస్తూ కేసీఆర్ భరోసా హామీలని ప్రజలకు వివరించి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. కేసీఆర్‌ను సీఎం చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, సర్పంచ్ యాదగిరి కార్తిక్‌రావు, స్వదేశీరావు, పెంబి జడ్పీటీసీ జానుబాయి, రైతు బంధు సమితి డైరెక్టర్ సిటిమల భరత్‌కుమార్, జంగ సంతోష్, ఫజల్‌ఖాన్,లాయకత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు



ఆర్కే 8కాలనీ బాబా మందిర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

శ్రీరాంపూర్, నవంబర్ 8 : శ్రీరాంపూర్ ఆర్కే 8కాలనీలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, వారి సతీమణి రాజకుమారిలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటి చైర్మన్ మల్లెత్తుల రాజేంద్రపాణి ఆద్వర్యంలో ఆలయంలో వేద పండితులు గోవర్ధన వెంకటరమణా చారి బాబకు ఎమ్మెల్యే దంపతులచే, నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ విజీత్‌రావులచే అభిషేఖాలు అర్చనలు చేయించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ చైర్మెన్ ఇసంపెల్లి ప్రభాకర్, కౌన్సిలర్ పూదరి కుమార్, చీడం మహేష్, పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, మహిళా అధ్యక్షురాలు రౌతు రజిత, నాయకులు శ్రీరాములు, తిరుపతి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలువాలని ప్రత్యేక పూజలు



సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 8 : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాలని, మంచిర్యాలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు భారీ మెజార్టీతో గెలుపొందాలని పట్టణంలోని సాయిబాబా ఆలయంలో బీఆర్ఎస్‌వీ నాయకులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పట్టణంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ నియోజక వర్గ అధ్యక్షుడు దగ్గుల మధుకుమార్ మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధి పథంలో నియోజక వర్గాన్ని నడిపిస్తున్న దివాకర్‌రావు లాంటి ఎమ్మెల్యేను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ పట్టణ ఉపాధ్యక్షుడు చిప్పకుర్తి జగన్, నియోజక వర్గ విద్యార్థి విభాగ నాయకులు మొహమ్మద్ సాజిత్ చోటు, నక్క తిరుపతి, రావుల శ్రావణ్, ఆయిల ప్రవీణ్, ఆవునూరి శ్రీనాథ్, కౌన్సిలర్ సురేశ్ బల్దువ, సీనియర్ నాయకులు తోట తిరుపతి, ఎర్రోళ్ల శ్రీనివాస్, పడాల రామన్న, జూపాక సుధీర్, వెంకటసాయి, బల్లికొండ రమేశ్, ఆరె శ్రీనివాస్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.